## పంటల భీమాను సద్వినియోగం చేసుకోండి

అగళి, జూలై 3 ప్రభాతవార్త




రైతులకు అవగాహన కల్పిస్తున్న వ్యవసాయ అధికారి

మండలంలోని రైతులు ప్రధాన మంత్రి పసల్ భీమా యోజన పథకం కింద ఖరీఫ్2025లో పంట సాగు చేసిన వారు భీమా కోసం పేర్లు నమోదు చేసుకోవాలని ఏఓ నాగరాజు తెలిపారు. వరి పంటకు ఎకరాకు 200 ప్రీమియం చెల్లించాలని జులై 15లోపు నమోదు చేసుకోవాలన్నారు. మొక్కజొన్న ఎకరాకు 165 ప్రీమియం, కందులకు102, రాగులు, ఆముదానికి 100 ప్రకారం ప్రీమియం ను జులై 31లోపు చెల్లించి, నమోదు చేసుకోవాలని తెలిపారు. ఈ పథకం ద్వారా పంటకోట ప్రయోగాలు నిర్వహించి పంట దిగుబడి ఆధారంగా ఇన్సురెన్స్ చెల్లించడం జరుగుతుందన్నారు. అలాగే పున:ర్వవస్తీకరించిన వాతావరణ ఆధారిత పంటల భీమా పథకాన్ని 2021 కింద వేరుశనగకు ఎకరాకు 648 ప్రకారం ప్రీమియం చెల్లించాలని, పత్తికి ఎకరాకు 1923, బత్తాయి పంటకు 2783, దానిమ్మకు ఎకరాకు 3796, టమోటాకు 1619, ఈ నెల 15లోపు చెల్లించి ఇన్సురెన్స్ చేసుకోవాల్సిందిగా తెలిపారు. వాతావరణ ఆధారిత పథకం కింద వాతావరణం, ఉష్ణోగ్రత, గాలి సాపేక్ష సాంద్రత తదిత వాటిని పరిగణలోకి తీసుకుని భీమా ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా బ్యాంకుల్లో తీసుకున్న రుణాలు బ్యాంకులకెళ్లి బీమా అయిందోలేదో తెలుసుకోవాలన్నారు. అదే విధంగా రుణాలు తీసుకున్న రైతులు కామన్ సర్వీస్ సెంటర్ ద్వారాగాని, మీ సేవలోగాని వారి ఆధార్‌కార్డు, భూమి పాసుపుస్తకం, బ్యాంక్ అకౌంట్, రైతు సేవా కేంద్రం సిబ్బంది ద్వారా పంట ధృవీకరణ పత్రం తీసుకుని వారు పండించే పైన తెలిపిన పంటలకు ఇన్సురెన్స్ చేసుకోవాల్సిందిగా ఏఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ దినేష్, సాయి, మండల ఉపాధ్యక్షులు గాయత్రి హేమంత్, మాజీ సర్పంచు లింగన్న తదితరులు పాల్గొన్నారు.

## మదర్‌ప్లాంట్‌కు మస్తుగా నీళ్లు

అగళి,జులై 3 ప్రభాతవార్త



బోరులో సంవృద్ధిగా నీరు పడిన దృశ్యం

అగళజ మండలంలో మధర్ ప్లాంట్ ద్వారా నీటిని శుద్ధి చేసి ట్రాక్టర్లలో స్టీల్ ట్యాంకర్ల ద్వారా 18 గ్రామాలకు నీటినిసరఫరాచేస్తారు. ఇటీవల మథర్‌ప్లాంట్ వద్ద ఉన్న బోర్లలో నీటి మట్టం పడిపోవడంతో ప్రజలు మంచినీటి సమస్యను ఎదుర్కొంటున్నారు.మథర్‌ప్లాంట్, కోసం గతంలో అగళిచెరువులో నాలుగు బోర్లు తవ్వినా నీరు లేక మూసుకుపోయాయి. మండలంలో నీటి సమస్యను ఎదుర్కొంటున్నారని మార్కెట్‌యార్డు డైరెక్టర్ శివరాములు నీటి సమస్యను ఎమ్మెల్యే ఎంఎస్‌రాజుకు, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి దృష్టికి తీసుకెళ్లగా సదరు నీటి సమస్యను వారు ఆర్‌డబ్లూఎస్ అధికారులతో మిత్ర గ్రూపు యాజమాన్యంతో సంప్రదించి బోరును తవ్వించాలని ఎంపిపి రేణుకా కామరాజును ఆదేశించారు. ఎంపిపి చొరవ తీసుకుని అగళి సంతమార్కెట్‌లో మధర్‌ప్లాంట్ వద్ద బోరును రిపేరీ చేయడంతో సంవృద్ధిగా నీరు పడ్డాయి. సదరు నీటిని శుద్ధి చేసి ప్రజలకు గ్రామాలకు సరఫరా చేస్తారని ఎంపిపి ఈ సందర్భంగా తెలిపారు.

## హేమావతి గ్రామంలో ఏడాది పాలనపై సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం



సన్మానం చేస్తున్న దృశ్యం

అమరాపురం జులై 3 ప్రభాతవార్త



కరపత్రాలను పంపిణీ చేస్తున్న దృశ్యం

మండల పరిధి లో హేమావతి గ్రామం నందు గురువారం సువరిపాలనతో తొలి అడుగు అనే కార్యక్రమం పై ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వ పథకాలు తెలియజేసే కార్యక్రమాన్ని మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ దేవగానపల్లి కృష్ణమూర్తి, మండల ప్రధాన కార్యదర్శి నాగరాజు, క్లస్టర్ కన్వీనర్లు నవీన్ కుమార్, కృష్ణమూర్తి, క్లస్టర్ కో కన్వీనర్లు మంజు తారక్, చెన్నప్పలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు జయకుమార్, మార్కెట్ యాడ్ డైరెక్టర్ విరూపాక్ష, పార్లమెంట్ తెలుగు యువత ఉపాధ్యక్షుడు రఘు, మారుతి ప్రసాద్, నియోజకవర్గ టిఎన్టియుసి ఉపాధ్యక్షుడు గొల్లమారనపల్లి రామచంద్రప్ప,మండల డీలర్ల సంఘం ఉపాధ్యక్షుడు హనుమంతు,పంచాయితీ టిడిపి కన్వీనర్ తిప్పయ్య, మాజీ ఎంపీపీ రామిరెడ్డి, ఎంపిటిసి ఓంకార్ స్వామి తదితరుల సర్వక్షంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ టిడిపి సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ శివకుమార్, ఆలయ కమిటీ చైర్మన్ కరేగౌడ్, దయానంద్, మహా లింగప్ప ఫీల్డ్ అసిస్టెంట్లు గౌడ రంగప్ప, చంద్రశేఖర్, తిమ్మన్న, ఓబుల రాజు,శ్రీనివాస్, సర్పంచ్ లోకేష్, హనుమంతరాయ, డీలర్ గౌడప్ప, ,కాచి కుంట ఆనంద్, మాజీ వార్డ్ మెంబర్ తిప్పేస్వామి, మంజునాథ్, తదితరుల సమక్షంలో విచ్చేసిన ప్రముఖులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు .అదేవిధంగా ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని తెలుసుకోవడంతో పాటు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల వివరాలను తెలియజేయడంతో పాటు వారి సమస్యలను అక్కడికక్కడే మన టిడిపి ఆప్ ద్వారా టిడిపి కార్యాలయానికి పంపే కార్యక్రమాన్ని కూడా చేపట్టారు .ఈ సందర్భంగా మండల కన్వీనర్ కృష్ణమూర్తి మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అనే సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని ఆయన తెలిపారు. అదేవిధంగా మడకశిర నియోజకవర్గంలో ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిల ఆధ్వర్యంలో మండల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. హేమావతి బీసీ కాలనీ యందు రోడ్ల వసతి లేకుండా తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని తమ సమస్యను పరిష్కరించాలని కాలోనిలోని మహిళలు నాయకుల దృష్టికి తీసుకువచ్చారు. తక్షణం ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్సీ దృష్టికి తీసుకెళ్లి కాలనీలోని ముఖ్య సమస్యలను పరిష్కరిస్తామని మండల కన్వీనర్ కృష్ణమూర్తి, ప్రధాన కార్యదర్శి నాగరాజులు తెలిపారు.

## పాఠశాలలకు మరుగుదొడ్ల మంజూరు

అగళి, జులై 3 ప్రభాతవార్త

మధూడి ఉన్నత పాఠశాలకు మరుదొడ్ల నిర్మాణంకోసం 3 లక్షలు మంజూరు అయినట్లు ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ విజయ్ తెలిపారు. అదేవిధంగా అగళి ఉన్నత పాఠశాలలో మరుగుదొడ్ల నిర్మాణానికి 3 లక్షలు, అగళి డిఆర్‌డిఏ వెలుగు కార్యాలయం వద్ద మరుగుదొడ్ల నిర్మాణానికి రూ.3 లక్షలు, హెచ్‌డి హళ్లి ఆంజినేయస్వామి దేవాలయం వద్ద మరుగుదొడ్ల నిర్మాణానికి రూ.3 లక్షలు, దేవరపల్లి అమ్మాజమ్మ, ఏడు మందమ్మ దేవాలయం వద్ద మరుగుదొడ్ల నిర్మాణానికి రూ.3 లక్షలు, వడ్రహట్టి దేవాలయం వద్ద మరుగుదొడ్ల నిర్మాణానికి రూ.3 లక్షలు, మధూడి బిసి హాస్టల్ మరుగుదొడ్ల నిర్మాణానికి 3, అగళి బిసి బాయ్స్ హాస్టల్ వద్ద 6 లక్షలు నిధులు మంజూరు అయినట్లు ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ విజయ్ తెలిపారు. సత్వరమే పనులను ప్రారంభిస్తామని తెలిపారు.

## తాగునీరు, ఇతర సమస్యలను పరిష్కరించండి

-ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్‌కు విన్నవించిన సీపీఎం నాయకులు



మంత్రి పయ్యావుల కేశవ్‌కు వినతిపత్రం అందించి సమస్యలను వివరిస్తున్న సీపీఎం నాయకులు

ఉరవకొండ, జూలై 3 ప్రభాతవార్త

మండల పరిధిలోని మోపిడి గ్రామంలో నెలకొన్న తాగునీటి సమస్యతోపాటు ఇతరత్రా సమస్యలను పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్‌కు సీపీఎం నాయకులు విన్నవించారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా మంత్రి గురువారం మోపిడి గ్రామంలో పర్యటించగా ఈ మేరకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం.కృష్ణమూర్తి మాట్లాడుతూ మోపిడి గ్రామంలో గత 2 నెలల నుండి సత్యసాయి నీళ్ల రాకపోవడంతో గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. బీసీ తదితర కాలనీల్లో సిమెంటు రోడ్లు, మురుగునీటి కాలువలు లేక వర్షం వస్తే నీరు ఇళ్లల్లోకి వస్తుండటంతో ప్రజలు అవస్థలు పడుతున్నారన్నారు. విద్యుత్ తీగలు ఇంటి మీద వ్రేలాడుతున్నాయని గతంలో మిద్దె మీద ఉన్న విద్యుత్ తీగ కగిలి ఒకరు చెయ్యి కోల్పోవడం జరిగిందన్నారు. ఎప్పుడో 40 సంవత్సరాల క్రితం వేసిన విద్యుత్ తీగలు గాలి వీచినపుడు షార్ట్ అవుతున్నాయని తద్వారా గ్రామంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతోందన్నారు. అన్నదాత సుఖీభవ సాయం 20వేల రూపాయలను ఒకేసారి విడుదలచేసి రైతుల ఖాతాల్లోకి జమ చేయాలని కోరారు. ఉపాధి శ్రామికులకు గత 7,8 వారాల నుండి పెండింగ్‌లోవున్న వేతనాలు వెంటనే చెల్లించాలని, పనిముట్లు అందించి పని ప్రదేశంలో సౌకర్యాలు కల్పించాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ మండల నాయకులు యురళి, వీరాంజినేయులు, రామాంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

## రాయితీ విత్తనం కొనగోలు చేసినందుకు దుకాణం సీజ్

- మండల వ్యవసాయాధికారి బి.రామకృష్ణుడు

ఉరవకొండ, జూలై 3 ప్రభాతవార్త



ఉరవకొండలోని సీజ్ చేసిన దుకాణంవద్ద ఏవో బి.రామకృష్ణుడు తదితరులు

రైతు నుండి రాయితీ వేరుశెనగ విత్తనం కొనగోలు చేసిన ఉరవ కొండ పట్టణంలోని గవిమఠానికి వెళ్లే దారిలోగల శివబాలాజీ అగ్రి ఎంటర్ ప్రైజెస్ దుకాణాన్ని సీజ్ చేసినట్లు మండల వ్యవసాయాధికారి బి.రామకృష్ణుడు తెలిపారు. గురువారం



దుకాణంలోని రాయితీ విత్తన వేరుశెనగ బస్తాలు

కూడేరు మండలం శివరాంపేటకు చెందిన ఎం.ఆంజినేయులు అనే రైతు నుండి 25 బస్తాలు (45వేల రూపాయల విలువ) ప్రభుత్వ రాయితీ విత్తన వేరుశెనగకాయల బస్తాలను దుకాణం యజమాని కొనగోలు చేశాడని సమాచారం రాగా తమ సిబ్బంది అక్కడికి వెళ్లి దుకాణంలో బస్తాలను గుర్తించారన్నారు. ఈ క్రమంలోనే దుకాణం యజమాని దుకాణాన్ని మూసివేసి అక్కడి వెళ్లిపోవడంతో రైతు నుండి వాంగ్మూలం తీసుకొని దుకాణాన్ని వీఆర్‌వో సమక్షంలో సీజ్ చేయడం జరిగిందని వివరించారు.

## ఎంఎస్‌ఎంఇ, గేట్స్ కళాశాల తరుపున ఆవిష్కర్తలకు సువర్ణ అవకాశం

గుత్తి, జూలై 3 ప్రభాతవార్త



గేట్స్ ఇంజనీరింగ్ కళాశాల , గేట్స్ కళాశాల చైర్మన్ రఘునాథరెడ్డి మాట్లాడుతున్న దృశ్యం

ఆవిష్కర్తల ప్రతిభను వెలికితీసే వేదికగా కేంద్ర ప్రభుత్వం ఎంఎస్‌ఎంఇ ఐడియా హ్యాకథాన్-5.0ను నిర్వహిస్తోందని ఇందులో ఆవిష్కర్తలు పాల్గొని తమ సృజనాత్మక ఆలోచనలను ప్రదర్శించడానికి ఇది ఒక సువర్ణావకాశమని గేట్స్ ఇంజనీరింగ్ కళాశాల ఎండి రఘునాథ్‌రెడ్డి తెలిపారు. 18 నుండి 60 ఏళ్ల మధ్య వయసు గల ఆవిష్కర్తలు కార్బన్ ఫుట్‌ప్రింట్ టెక్నాలజీ, సర్వే లైన్, సైబర్ డిఫెన్స్ టెక్నాలజీ, ఇన్నోవేషన్ ఇన్ ఎకోసిస్టమ్స్, కోస్టల్, హిల్లీ రీజియన్స్‌లో బిజినెస్ అప్‌గ్రేడింగ్, స్మార్ట్, రెసిలియంట్ సప్లై చైన్ వంటి అంశాలపై తమ ప్రతిభను చూపవచ్చన్నారు. ఔత్సాహికులు ఎంఎస్‌ఎంఇ వెబ్‌సైట్‌ను సందర్శించి గేట్స్ ఇనిస్టిట్యూట్ ద్వారా తమ ఐడియాలను ఈ నెల 14వతేదీలోపు సమర్పించవచ్చన్నారు. ఎంపికైన ఐడియాలకు గరిష్టంగా 15 లక్షల వరకు ఆర్థిక సహాయం లభిస్తుందని ఈ అవకాశాన్ని పరిసర ప్రాంతాల్లోని వారు వినియోగించుకోవాలని రఘునాథ్‌రెడ్డి పేర్కొన్నారు. గత ఎంఎస్‌ఎంఇ ఐడియా హ్యాకథాన్-4.0లో గేట్స్ విద్యార్థులు రెండు వినూత్న ఆవిష్కరణలు సమర్పించి ఏకంగా 15 లక్షలు, 7 లక్షల రూపాయలను సాధించడం గర్వకారణమన్నారు. ఈసారి కూడా గేట్స్ విద్యార్థులు అత్యుత్తమంగా రాణిస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు, ఆసక్తి గలవారు 9963014252, 9441888218కు సంప్రదించాలని ఆయన తెలిపారు.

## మున్సిపల్ ఏఇగా గోవిందప్ప



గుత్తి, జూలై 3 ప్రభాతవార్త

గుత్తి మున్సిపల్ కార్యాలయంలో ఏఇగా గోవిందప్ప గురువారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మున్సిపల్ కమీషనర్ జబ్బార్‌మియా, డిఇఇ హేమచంద్రకు జాయినింగ్ రిపోర్ట్ అందచేశారు. ఏఇ గోవిందప్ప గతంలో కర్నూల్ కార్పోరేషన్‌లో విధులు నిర్వహిస్తూ బదిలీపై గుత్తి మున్సిపాలిటీకి వచ్చారు.

ఏఇ గోవిందప్ప

## ఆత్మస్థైర్యంతో విద్యార్థునులు ముందుకు వెళ్లాలి

మామిళ్ళపల్లి ఏరియా ఆర్‌డిటి ఎటిఎల్ పద్మావతి

కనగానపల్లి జూలై 3 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని కేజీబీవీ విద్యాలయం నందు గురువారం ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థునులకు ఆర్డిటి ఆధ్వర్యంలో వృత్తి నైపుణ్యం పై అవగాహన కల్పించారు. ఏర్పాటుచేసిన సమావేశంలో మామిళ్ళపల్లి ఏరియా ఆర్డిటి ఎటిఎల్ పద్మావతి మాట్లాడుతూ ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థునుల జీవన నైపుణ్యాలలో భాగంగా ఆత్మస్థైర్యాన్ని పెంపొందించడానికి కావాల్సిన అంశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరిస్తూ వారిలో ఆత్మస్థైర్యం,పి లక్ష్యసాధన కోసం వారు పాటించాల్సిన ప్రవర్తన ధోరణిలను వివరించడం జరిగింది. అందుకు విద్యార్థునులు ఉన్నత స్థానాలను సాధిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డిటి సిబ్బంది ధనలక్ష్మి, మురళి, రామకృష్ణ, వెంకటేష్, కేజీబీవీ పాఠశాల ఉపాధ్యాయునులు , విద్యార్థినులు పాల్గొన్నారు.

## తగరకుంటలో డోర్ టు డోర్ కార్యక్రమం

కనగానపల్లి జూలై 3 ప్రభాతవార్త

తగరకుంట గ్రామంలో గురువారం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా డోర్ టు డోర్ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ యాతం పోతులయ్య టిడిపి ప్రభుత్వం సంవత్సరంలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు ఇంటింటికి పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాధవరాజు టిడిపి నాయకులు రాజాకృష్ణ, బూత్ కన్వీనర్ ఆకుల రమేష్ టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## పేదల ఇంటి ముందర వెలగని వీధిలైట్లు

కనేకల్లు జూలై 03 ప్రభాతవార్త

గ్రామపంచాయతీ నందు గత రెండు నెలలుగా వెలుగని వీధిలైట్లు స్థానికంగా చేపల కాలనీ, కొత్త కొట్టాలు, ఇంద్రమ్మ కాలనీ ,రామ్ నగర్ టౌన్ నందు వీధిలైట్లు వెలగడం లేదు. ప్రస్తుతం వర్షాకాలం మొదలైంది తేమవలన పాములు తేళ్ల రోడ్లపై తిరుగుతుంటాయి కూడా ,చీకటిలో నడుచుకుంటూ వెళ్లే వారికి అవి కనపడక వాటిని తొక్కినప్పుడు అవి కరిచి ప్రాణహాని జరిగే ప్రమాదం ఉందని పంచాయతీ అధికారులు స్పందించి వీధిలైట్లు అమర్చాలని స్థానిక సిపిఐ పట్టణ కార్యదర్శి బషీర్ అహ్మద్ తెలిపారు, విద్యా సంవత్సరం మొదలైనందున ట్యూషన్కు వెళ్లే పిల్లలు మబ్బులో ఇంటికి చేరుకునే సమయంలో ఏమైనా అనర్థం జరగొచ్చు అని పిల్లల తల్లిదండ్రులు తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. స్థానికంగా ఉన్నటువంటి సర్పంచ్ మరియు ప్రస్తుతం అధికారంలో ఉన్న పాలకులు కూడా ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదనీ వీధిలైట్లను యుద్ధ ప్రాతిపదికన కొత్త లైట్లు బిగించాలని లేనియెడల ప్రజా సంఘాలను కలుపుకొని మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయం ముందు ఆందోళన చేపడతామని సిపిఐ పార్టీ నాయకులు తెలిపారు.

## ఇంద్రావతి గ్రామానికి రూ.16 లక్షలతో ప్రత్యేక తాగునీటి పైప్‌లైన్

-భూమిపూజ చేసి పనులు ప్రారంభించిన మాజీ సర్పంచ్ యర్రగుంట్ల వెంకటేష్

ఉరవకొండ, జూలై 3 ప్రభాతవార్త




నూతన పైప్‌లైన్ నిర్మాణ పనులకు భూమిపూజ చేస్తున్న మాజీ సర్పంచు యర్రగుంట్ల వెంకటేష్ తదితరుల దృశ్యాలు

మండల పరిధిలోని ఇంద్రావతి గ్రామానికి 16 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా ఏర్పాటు చేస్తున్న ప్రత్యేక తాగునీటి పైప్‌లైన్ పనులకు గురువారం గ్రామ మాజీ సర్పంచ్ యర్రగుంట్ల వెంకటేష్



భూమిపూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా యర్రగుంట్ల వెంకటేష్ మాట్లాడుతూ పీఏబీఆర్ స్కీమ్ నుండి ఇంద్రావతి గ్రామానికి తాగునీటిని అందించేందుకుగాను జల్‌జీవన్ మిషన్ కింద మోపిడి గ్రామం నుండి ప్రత్యేక పైప్‌లైన్ ఏర్పాటు చేస్తున్నారన్నారు. ఇప్పటివరకు ఇంద్రావతి గ్రామానికి తాగునీటి పథకం ద్వారా నీటి సరఫరా లేదని పైప్‌లైన్ పనులు పూర్తీ అయితే నీటి సమస్య తీరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఓబులేసు, టీడీపీ నాయకులు సుధాకర్, రామకృష్ణ, కురువ మల్లికార్జున, దాసరి రవి, చాకలి రామాంజినేయులు, ఫీల్డ్ అసిస్టెంట్ కల్లు చిన్న తదితరులు పాల్గొన్నారు.

## ఎంఆర్‌పీఎస్ నియోజకవర్గ కన్వీనర్ సోమశేఖర్‌కు సన్మానం



ఎంఆర్‌పీఎస్ నియోజకవర్గ కన్వీనర్ సోమశేఖర్‌ను సన్మానిస్తున్న దృశ్యం

ఉరవకొండ, జూలై 3 ప్రభాతవార్త

ఎంఆర్‌పీఎస్ ఉరవకొండ నియోజకవర్గ కన్వీనర్‌గా నూతనంగా నియమితులైన రాయంపల్లి సోమశేఖర్‌ను వివిధ దళిత సంఘాలు ఘనంగా సన్మానించాయి. పట్టణంలోని స్థానిక ఆర్‌అండ్‌బీ గెస్ట్‌హౌస్ ఆవరణంలో గురువారం సోమశేఖర్‌కు షాలువాకప్పి పూలమాలతో సన్మానించి మిఠాయిలు పంచి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పీఎస్ నియోజకవర్గ పరిశీలకులు చాబాల సర్పంచ్ మల్లెల జగదీష్, డీజీహెచ్ఎస్ ఎస్ వ్యవస్థాపకులు మీనుగ గోపాల్, నాయకులు చంద్రశేఖర్, ఎర్రిస్వామి, శ్రీరాములు, పాల్తూరు ఆనంద్, రామకృష్ణ, ఆంజనేయులు, రాముడు, మీనుగ రామాంజినేయులు, మీనుగ పెద్దన్న, రాంమూర్తి, వీరాంజినేయులు, మల్లికార్జున, రామాంజినేయులు, గంగన్న తదితరులు పాల్గొన్నారు.

## కారు బోల్తా ఐదు మంది టీచర్లకు గాయాలు

డి.హిరెహాళ్, జులై 3, (ప్రభాతవార్త)



బోల్తాపడ్డ కారు

డి.హిరేహాళ్ మండలం గొడిసెలపల్లి సమీపంలో గురువారం సాయంకాలం ప్రభుత్వ ఉపాధ్యాయులతో వెళ్తున్న కారు అదుపు తప్పి బోల్తా పడింది. ఈ ఘటనలో ఐదు మంది ఉపాధ్యాయులు, డ్రైవర్ గాయాలపాలయ్యారు. గాయపడ్డ వారిని గొడిసెలపల్లిలో గ్రామస్తులు ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన చికిత్స కోసం రాయదుర్గం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. డి.హిరేహాల్ నుంచి అనంతపురం వెళ్తుండగా ఈ ప్రమాదం చోటు చేసుకోగా డి.హిరెహాళ్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## తుంగభద్రకు వరద ఉధృతి.....

- 12 గేట్లు తెరిచి నదికి నీరు విడుదల



టీబీ డ్యాం గేట్లు తెరిచి దిగువకు నీరు వదిలినప్పటి దృశ్యం

బళ్లారి, జూలై03, ప్రభాతవార్త;

తుంగభద్ర జలాశయానికి వరద ఉధృతి కొనసాగుతోంది. టీబీ డ్యాంకు చెందిన 12 గేట్లను రెండున్నర అడుగులు పైకెత్తి గురువారం మధ్యాహ్నం 12 గంటలకు 36,100 క్యూసెక్కుల నీటిని నదిలోకి వదిలినట్లు తుంగభద్ర బోర్డు అధికారులు తెలిపారు. ఇన్‌ఫ్లో మరింత పెరిగే అవకాశం ఉన్నందున నదికి వదిలే నీటి ప్రమాణ శాతాన్ని 50 వేల క్యూసెక్కులకు పెంచే అవకాశం ఉన్నదని సమాచారం. ప్రస్తుతం జలాశయం నీటిమట్టం 1625.25 అడుగులుగా ఉంది. డ్యాంలో 78.31 టీఎంసీల నీరు సేకరణ జరిగింది. జలాశయాల ఇంజనీరింగ్ నిపుణుడు కన్నయ్యనాయుడు సూచనల మేరకు డ్యాం గేట్లు శిథిలావస్థకు చేరుకోవడంతో వాటి స్థానంలో కొత్త గేట్లు అమర్చేందుకు టెండర్ల ప్రక్రియ చేపట్టినందున కేవలం 80 టీఎంసీల మేరకు మాత్రమే జలాశయంలో నీరు నిల్వ చేసుకోవాలన్న సూచన మేరకు అంతకుమించి వరదనీరు జలాశయానికి వస్తే దిగువకు నీరు విడుదల చేయాలని సూచించడంతో తుంగభద్ర నదిలోకి టీబీ బోర్డు అధికారులు నీటిని వదిలారు.

## 5న బళ్లారిలో కార్మికశాఖ మంత్రి సంతోష్‌లాడ్ పర్యటన

బళ్లారి, జూలై03, ప్రభాతవార్త;



కార్మికశాఖ మంత్రి సంతోష్‌ఎస్.లాడ్

కార్మికశాఖ మంత్రి మరియు ధార్వాడ్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి సంతోష్‌ఎస్.లాడ్ ఈనెల 5వ తేదీన బళ్లారి జిల్లాలో పర్యటిస్తారు. ఆరోజున ఆయన విజయనగరం జిల్లా నుంచి బళ్లారికి చేరుకుని, బళ్లారి జిల్లాలోని వివిధవర్గాల అసంఘటిత కార్మికులకు స్మార్ట్ కార్డులు పంపిణీ చేయడానికి మరియు వివిధ పథకాల గురించి అవగాహన కల్పించడానికి ఉదయం 11 గంటలకు నగరంలోని స్టేడియం రోడ్డులోని వాల్మీకి భవన్‌లో నిర్వహించే కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు జిల్లా ప్రజాప్రతినిధులు మరియు నాయకులతో ఆయన సంభాషిస్తారని మంత్రి వ్యక్తిగత కార్యదర్శి తెలిపారు.

## పౌర కార్మికులకు ప్రతినిత్యము ఆరోగ్య పరీక్షలు అవసరం

- డాక్టర్ కె.బి.ఓబులేష్

పావగడ, జులై 3 ప్రభాతవార్త

పౌర కార్మికులకు ప్రతినిత్యము ఆరోగ్య పరీక్షలు అవసరమని వారి కోసం ప్రత్యేకంగా చికిత్సా శిబిరాలను ఏర్పాటు చేయాలని కర్ణాటక మేల్విచారణ సమితి మెంబర్ డాక్టర్ కె.బి ఓబులేష్ తమ అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు. గురువారం పట్టణంలోని మున్సిపాలిటీ ఆవరణంలో ఏర్పాటు చేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, బాబు జగజీవన్ రామ్ జయంతోత్సవ సందర్భంగా ఏర్పాటుచేసిన రాజ్యాంగ జాగృతి శిబిరం కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. పౌర కార్మికులను గౌరవించాలని వారి ఆరోగ్య పరిస్థితుల పట్ల కూడా శ్రద్ధ వహించడం అందరి బాధ్యతని గుర్తు చేశారు వారికి గృహభాగ్య యోజన ద్వారా ఇళ్లను నిర్మించివ్వాలని విజ్ఞప్తి చేశారు మున్సిపాలిటీ నిధుల నుంచి వారికి ఉపహారం మరియు సురక్షిత సామాన్లను పంపిణీ చేయాలన్నారు. మున్సిపాలిటీ అధ్యక్షులు సుధేష్ బాబు మాట్లాడుతూ పావగడలో పౌర కార్మికులకు 17 ఇళ్లను నిర్మించిస్తున్నట్లు తెలిపారు ఇప్పటికే 80 శాతం పనులు పూర్తి అయినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ ఉపాధ్యక్షురాలు మాలిన్ తాజ్, కౌన్సిలర్లు గంగమ్మ, బాలసుబ్రమణ్యం, విజయ్ కుమార్, నామిని కౌన్సిలర్ గంగాధర్, చీఫ్ ఆఫీసర్ జాఫర్ షరీఫ్, హెల్త్ ఇన్స్పెక్టర్ శంషుద్దీన్,దళిత సంఘం నాయకులు సుబ్బరాయప్ప, హనుమంతరాయప్ప, నరసింహప్ప, కన్నమేడి కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు

## గెస్ట్ లెక్చరర్ల సేవల్ని కొనసాగించాలంటూ డిమాండ్

పత్రికాగోష్టిలో మాట్లాడుతున్న రాష్ట్ర ప్రభుత్వ డిగ్రీ కాలేజీల గెస్ట్



లెక్చరర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు డా.టి.దుర్గప్ప

బళ్లారి, జూలై03, ప్రభాతవార్త;

గత విద్యా సంవత్సరంలో సేవలందించిన అందరు గెస్ట్ లెక్చరర్లను ఈ సంవత్సరం కూడా కొనసాగించేలా సంబంధిత కమిషనర్‌కు ఆదేశాలు జారీ చేయాలని కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వ డిగ్రీ కాలేజీల గెస్ట్ లెక్చరర్ల సంఘం బళ్లారి జిల్లా అధ్యక్షుడు పి.దుర్గప్ప రాష్ట్ర ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు. స్థానిక పత్రికాభవన్‌లో గురువారం ప్రెస్‌మీట్‌లో మాట్లాడిన ఆయన 2024-25 విద్యా సంవత్సరంలో ప్రభుత్వ డిగ్రీ కాలేజీల్లో పనిచేసిన వారిలో అర్హత ఉన్న వారు, అనర్హత గల వారు, బేధం లేకుండా యధారీతిలో విధుల్లో కొనసాగేలా చూడాలని చెప్పారు. ఇప్పటికే అనేకమంది గెస్ట్ లెక్చరర్లు వయో భారంతో పదవీ విరమణ వయస్సుకు చేరిన వారు ఉన్నారని, వారందరికీ సేవా భద్రత లేకుండా ఆందోళనకర స్థితిలో ఉన్నారని తెలిపారు. ఒకవేళ ప్రభుత్వం యూజీసీ రూల్స్ ప్రకారం యూజీసీ అర్హత గలవారిని మాత్రం విధుల్లో నియమించుకుంటే వేలాది మంది గెస్ట్ లెక్చరర్ల బతుకులు వీధిపాలవడం జరుగుతుందని ఆరోపించారు. ప్రస్తుతం ఇప్పటివరకు బోధన చేసిన అతిథి ఉపన్యాసకుల సేవల్ని పొంది యూజీసీ నిబంధనల పేరిట లెక్చరర్లను వదిలించుకునే కార్యాన్ని ప్రభుత్వం చేస్తున్నదని, ఈ వృత్తినే నమ్ముకున్న గెస్ట్ లెక్చరర్లు ప్రత్యామ్నాయ మార్గం లేక వారి జీవితం బుగ్గిపాలవుతుందని, కావునా ముఖ్యమంత్రి, ఉన్నత విద్యాశాఖ మంత్రి జూన్ 25న జారీ చేసిన నోటిఫికేషన్‌ను రద్దు చేసి గత విద్యా సంవత్సరంలో సేవలందించిన గెస్ట్ లెక్చరర్లందరినీ కొనసాగించేలా సంబంధిత కమిషనర్‌కు ఆదేశాలు జారీ చేయాలని కోరారు. యూజీసీ, నాన్ యూజీసీ బేధం చూపి తమను వదిలించుకోకూడదని వారు కోరుతూ, లేనిపక్షంలో తాము ఉగ్రపోరాటం చేపడతామని హెచ్చరించారు. ఈ సందర్భంలో సంఘం పదాధికారులు డి.సిద్దేష్, సహకార్యదర్శి టి.రుద్రమునిి, గురురాజ్, ఎస్.ఎం.రమేష్, ఎం.రఫీ, రామచందర్‌రావు, బాలన్న, బాలచంద్ర, టి.జయరాం తదితరులు పాల్గొన్నారు.

